


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 274 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు ఆదివారం 7 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :274 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SUN 7 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# సర్వే చేస్తాం... తేడాగా ఉన్నవాళ్లను వదిలించుకుంటాం

## క్యాడర్ కు చంద్రబాబు క్లారిటీ

- పనితీరు ఆధారంగానే పార్టీలో గుర్తింపు ఉంటుందని చంద్రబాబు స్పష్టీకరణ
- తప్పులు చేసేవారిని వదిలించుకుంటానని హెచ్చరిక
- డీఎస్సీపై 'గొడ్డలి పార్టీ' దుష్ప్రచారాన్ని ఆధారాలతో తిప్పికొట్టామన్న ముఖ్యమంత్రి
- లోకేష్ పట్టుదలతో పనిచేసి మంగళగిరిని టీడీపీకి కంచుకోటగా మార్చారని ప్రశంస
- ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నామని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని శ్రేణులకు సూచన



పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీలో ఇకపై పనితీరే ప్రామాణిక మని, తప్పులు చేసే వారిని, తేడాగా వ్యవహరించే వారిని వదిలించుకుంటానని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. పార్టీ పదవుల నుంచి ఎన్నికల టిక్కెట్ల కేటాయింపు వరకు నిరంతరం సర్వేలు చేయిస్తానని, ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన తేల్చి చెప్పారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో ఆయన పాల్గొని, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇకపై పార్టీకి ఓటమి లేదు, రాదు. ఆ స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ప్రజలతో మంచిగా ఉంటున్నాం, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తున్నాం, సంక్షేమం–అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తున్నాం. అన్నింటికీ మించి ఆత్మవిమర్శ చేసుకుంటున్నాం. అందుకే ఓటమి మన దరికి చేరదు. రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వారిని, తేడాగా ఉన్నవారిని వదిలించుకోవడానికి వెనుకాడను" అని స్పష్టం చేశారు.గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచిస్తూ, మంగళగిరి

- మిగతా 2లో



# స్పేర్‌సిటీ.. భవిష్యత్ టెక్నాలజీకి వారధి

- మాస్కోలో వ్యాధి నిర్ధారణ చేసే ఏటీఎం... నారా లోకేష్ ఆశ్చర్యం
- మాస్కోలోని స్బేర్ సిటీని సందర్శించిన మంత్రి నారా లోకేష్
- వ్యాధి నిర్ధారణ చేసే స్బేర్ బ్యాంక్ ఏటీఎంను పరిశీలన
- ఏఐ, క్వాంటం టెక్నాలజీపై ప్రజెంటేషన్ ఇచ్చిన ప్రతినిధులు
- డిజిటల్ హెల్త్‌కేర్, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్‌పై ఆరా

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రష్యా రాజధాని మాస్కోలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన అక్కడి ప్రతిష్టాత్మక స్బేర్ సిటీని సందర్శించి, ఆధునిక సాంకేతికతను పరిశీలించారు. టెక్నాలజీ రంగంలో వస్తున్న విప్లవాత్మక

- మిగతా 2లో



# అసలు నువ్వెవరు?

## ప్రకాశ్ రాజ్‌పై జనసేన నేత తీవ్ర ఆగ్రహం

- షూటింగ్‌లకు ప్రకాశ్ రాజ్ ఎప్పుడైనా సమయానికి వచ్చారా అని నిలదీత
- దేశానికి, తెలంగాణకు ఆయన చేసిన సేవ ఏంటని ఎద్దేవా
- గద్దర్ విషయంలో పవన్ కల్యాణ్‌ను విమర్శించే హక్కు లేదని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:నటుడు ప్రకాశ్ రాజ్‌పై తెలంగాణ జనసేన నాయకుడు సాగర్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. జనసేన పార్టీ, ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ గురించి మాట్లాడే హక్కు ప్రకా శ్ రాజ్‌కు

- మిగతా 2లో

# కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే ఏకైక మొనగాడు జగన్



- కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగులు, రైతుల మోసపోయారన్న కన్నబాబు
- హామీలు నెరవేర్చామని కూటమి నేతలు దేవుడిపై ప్రమాణం చేసి చెప్పగలరా అని సవాల్
- గత ప్రభుత్వ పథకాలను కాపీ కొడుతూ ప్రభుత్వం కాలక్షేపం చేస్తోందని మండిపాటు

- మిగతా 2లో



# గుడివాడ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం

- రూ. 4.77 కోట్ల అభివృద్ధి పనులకు వెనిగండ్ల రాము శంకుస్థాపన
- ప్రజలకు సురక్షితమై త్రాగునీరు అందించడమే తమ ధ్యేయమని వ్యాఖ్య
- గతంలో నిర్లక్ష్యానికి గురైన పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని వెల్లడి

- మిగతా 2లో



# రుతుపవనాలు వచ్చేశాయి..

- ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు
- రాయలసీమ ప్రాంతాన్ని తొలుత తాకినట్లు ప్రకటించిన విపత్తుల నిర్వహణ సంస్థ
- ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం
- తరచూ విరామాలు తీసుకుంటూ రుతుపవనాల గమనం సాగే సూచనలు
- కొన్ని జిల్లాల్లో వర్షాలు, మరికొన్ని జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలకు అవకాశం

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. శనివారం రాయలసీమ ప్రాంతాన్ని రుతుపవనాలు తాకినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) అధికారికంగా ప్రకటించింది. ఐఎండి అంచనాల ప్రకారం, త్వరలోనే రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలకూ విస్తరించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి రుతుపవనాల రాక కాస్త ఆలస్యమైంది. గత సంవత్సరం

- మిగతా 2లో

# బొద్దింకలు రోడ్డెక్కలేవన్నారు, ఇదిగో వచ్చేశాం

## జంతర్ మంతర్‌లో అభిజిత్ దీప్కే

- ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ తొలి నిరసన
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్
- నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈ ఫలితాల అవకతవకలపై ఆందోళన




దేశవ్యాప్త విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై యువత గళమెత్తింది. సోషల్ మీడియా వేదికగా సంచలనం సృష్టించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) శనివారం ఢిల్లీలోని

- మిగతా 2లో





# బెదిరింపులు వద్దు.. ప్రశ్నించడం మా హక్కు

పెన్ పవర్ డెస్క్:సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుగ్గా ఉంటారు ప్రకాశ్ రాజ్ . సామాజిక, రాజకీయ అంశాలపై తన అభిప్రాయా లను నిర్మొహమాటంగా వెల్లడిస్తుంటారు. తాజాగా జనసేన పార్టీ

- మిగతా 2లో





# 15 ఏళ్ల క్రితం అగ్రిమెంట్...
# ఇప్పుడు కోట్ల రూపాయల భూ వివాదం!

## -కోర్టు అటాచ్మెంట్ ఆదేశాలు ఉన్నా రిజిస్ట్రేషన్లు?

## -సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై తీవ్ర ఆరోపణలు

**కందుకూరు పెన్ పవర్, జూన్ 6:**

కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్లు 664/1, 662/3, 665/1బి ప్రాంతాల్లోని భూములకు సంబంధించిన వివాదం రోజురోజుకు ముదురుతోంది. దాదాపు 15 సంవత్సరాల క్రితం భూ యజమానుల నుంచి 2.17 ఎకరాల భూమిని అగ్రిమెంట్ ద్వారా పొందినట్లు చెబుతున్న గోనుగుంట వెంకటేశ్వర్లు, తనకు న్యాయం జరగకుండా రాజకీయ పలుకుబడి, అధికారుల సహకారంతో ఇతరులకు రిజిస్ట్రేషన్లు జరిపించారని ఆరోపిస్తున్నారు.

**అగ్రిమెంట్ ఉన్న భూములపై వివాదం..:** 2011లో భూ యజమానులతో అగ్రిమెంట్ కుదుర్చుకుని పెద్ద మొత్తంలో నగదు చెల్లించినట్లు వెంకటేశ్వర్లు పేర్కొంటున్నారు. ఈ భూములకు సంబంధించి 2026 జనవరి 12న ఒక వెంచర్ మరొకరికి చెందినదంటూ వార్తలు ప్రచురితమయ్యాయి. అనంతరం జనవరి 30న హైకోర్టు న్యాయవాది ద్వారా కందుకూరు సబ్ రిజిస్ట్రార్‌కు లీగల్ నోటీసు పంపించారు.

**నోటీసు ఉన్నా వేగవంతమైన రిజిస్ట్రేషన్లు?..:** లీగల్ నోటీసు అందిన తరువాత కూడా భూ యజమానులను పిలిపించి త్వరగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని సలహా ఇచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనంతరం దివి కొండయ్యకు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చి, ఒకే రోజులో దాదాపు 20 రిజిస్ట్రేషన్లు జరిగినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న గోనుగుంట వెంకటేశ్వర్లు మార్చి 12న భూములు విక్రయించిన వారికీ, కొనుగోలు చేసిన వారికీ లాయర్ నోటీసులు పంపించారు.

**కోర్టు అటాచ్మెంట్ ఆదేశాలు..:** మే 13, 2026న కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా నెం.160/2026, అటాచ్మెంట్ పిటిషన్ నెం.267/2026 దాఖలు చేయగా, కోర్టు సర్వే నెం.664/1లో 59 సెంట్లు, సర్వే నెం.665/1బిలో 1.34 ఎకరాల భూమిని అటాచ్మెంట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కోర్టు ఆదేశాల ప్రతులను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి అందజేసినా, అదే సర్వే నంబర్లలో మరిన్ని రిజిస్ట్రేషన్లు జరిగాయని వెంకటేశ్వర్లు ఆరోపిస్తున్నారు.

**బహిరంగ ప్రకటనతో హెచ్చరిక..:** మే 19న ప్రజాశక్తి దినపత్రికలో న్యాయవాది ద్వారా బహిరంగ ప్రకటన విడుదల చేసి, కోర్టు అటాచ్మెంట్ చేసిన భూములపై ఎటువంటి క్రయవిక్రయాలు చేయరాదని హెచ్చరించారు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవని పేర్కొన్నారు.

**కమిషనర్‌కు ఫిర్యాదు...:** మే 18న విజయవాడలోని రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కమిషనర్‌కు సబ్ రిజిస్ట్రార్ వ్యవహారశైలిపై శాఖాపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని న్యాయవాది ద్వారా ఫిర్యాదు పంపినట్లు సమాచారం.

**రాజకీయ అండదండలతో భూదందా?..:** ఈ వ్యవహారంలో రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని, కోట్ల రూపాయలు చేతులు మారాయని, అసలు అగ్రిమెంట్ హక్కుదారుడికి న్యాయం జరగకుండా ఇతరులకు లాభం చేకూర్చే విధంగా వ్యవహరించారని బాధితుడు ఆరోపిస్తున్నారు.

**న్యాయపోరాటానికి సిద్ధమైన వెంకటేశ్వర్లు..:** తనకు రావలసిన డబ్బు తిరిగి పొందడంతో పాటు, తనను మోసం చేసిన భూ యజమానులు, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు గోనుగుంట వెంకటేశ్వర్లు న్యాయపోరాటం కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఉన్నం కొండలరావు ఎమ్మెల్యే బామ్మర్దిని అని చెప్పి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించాడని వెంకటేశ్వర్లు ఆరోపిస్తున్నారు. నెల్లూరు డిఆర్ కు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. అలాగే భూములు కొనుగోలు చేసిన వారిపై కూడా కోర్టు ద్వారా తన హక్కులను సాధించేందుకు సిద్ధమవుతున్నారు. భూముల కొనుగోలు, అమ్మకాల విషయంలో పూర్తి స్థాయి న్యాయపరమైన పరిశీలన లేకుండా వ్యవహరిస్తే ఎంతటి సమస్యలు తలెత్తుతాయో ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోంది. కోర్టు తుది తీర్పు కోసం స్థానికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పెన్ పవర్
## మార్కాపురం - ప్రకాశం

# క్లీన్ సిటీగా ఒంగోలు నగరం

## సెప్టెంబర్ లో ఘనంగా 150 సంవత్సరాల వేడుకలు

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 06**

150 సంవత్సరాల చారిత్రక నేపథ్యం ఉన్న ఒంగోలు నగరాన్ని క్లీన్ సిటీగా మార్చడంలో ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్, ఒంగోలు నగర కార్పోరేషన్ ప్రత్యేక అధికారి పి. రాజాబాబు పిలుపు నిచ్చారు. శనివారం సాయంత్రం ఒంగోలు మునిసిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ, ఒంగోలు నగరానికి చాలా ప్రాధ్యానత ఉందని, సుమారు 150 సంవత్సరాల క్రితం ఏర్పడిందని, ఈ సంవత్సరం సెప్టెంబర్ మాసంలో 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నాలుగు నెలల కాలంలో ఒంగోలు నగరాన్ని రాష్ట్రంలో ఉత్తమ నగరంగా, పరిశుభ్రమైన నగరంగా తీరిదిద్దేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత అని ఒంగోలు నగరంలో గత నెల 23వ తేదీ నుండి జరుగుచున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో నగర ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనలు మేరకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని గత నెల 23వ తేదీ నుండి నాలుగు వారాల పాటు ఒక క్రమపద్ధతిలో అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. మొదటి వారంలో నగరంలోని చెత్త ఎక్కువగా పేరుకుపోయే రెడ్ స్పాట్లు (ఎక్కువగా చెత్త పేరుకుపోయే ప్రాంతాలు), యెల్లో స్పాట్లు (పాక్షికంగా చెత్త పేరుకుపోయే ప్రాంతాలు) పూర్తిగా తొలగించడంపై దృష్టి సారించడం, రెండవ వారంలో కాలువలు, డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రపరిచి, నీటి నిల్వలు, వరద సమస్యలను నివారించడానికి చర్యలు తీసుకోవడం, మూడవ వారంలో నివాస, వాణిజ్య ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం, 4వ, వారంలో పబ్లిక్ టాయిలెట్స్, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రజా ప్రదేశాలను శుభ్రపరచడం ద్వారా హైజీన్ ప్రమాణాలను పెంచడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మునిసిపల్ సిబ్బంది కృషితో పాటు నగర ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని కోరారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్, ఈ సందర్భంగా నగర ప్రజలకు సూచించారు. ఒంగోలు నగరంలో స్వచ్ఛ సర్వేక్ష ప్రారంభం కానున్నదని, ఒంగోలు కార్పోరేషన్ స్వచ్ఛ సర్వేక్ష ర్యాంకు సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా అమలు జరిగేలా సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్ 2026 నిబంధనలు రావడంతో పాటు అందులో పౌరుల బాధ్యతలను కుడా పొందపర్చడం జరిగిందన్నారు. ఈ నిబంధనల ప్రకారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం , ఎవరైనా పారిశుద్ధ్య నిర్వహణ నిబంధనలు అతిక్రమిస్తే వారిపై ఫైన్ వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. స్వచ్ఛ సర్వేక్ష కార్యక్రమంలో భాగంగా కార్పోరేషన్ కార్యాలయంలో 1800425238 టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా 24 - 7 పనిచేసేలా ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఒంగోలు నగరంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ను త్వరలో ఒంగోలు నగరంలో ప్రారంభించుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒంగోలు నగరంలోని ప్రధాన కాలువైన పోతురాజు కాలువను ఆధునీకరించడంతో పాటు ఆక్రమణలను కూడా తొలగించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రామాయపట్నం పోర్టు, దానికి అనుసంధానంగా సుమారు 4 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో బిపిసిఎల్, ఇండోసోల్, వంటి భారీ పరిశ్రమలు ప్రకాశం జిల్లాలో రానున్న నేపథ్యంలో ఒంగోలు నగరాన్ని మరింత సుందర నగరంగా, ఆకర్షణీయమైన, పరిశుభ్రమైన నగరంగా మార్చడంలో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఒంగోలు నగర ప్రజలను కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో అసిస్టెంట్ మునిసిపల్ కమిషనర్ రాంభూపాల్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ పి. ఐసయ్య, ఎంహెచ్ఓ వైష్ణవి, టిపిఎస్ రసూల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాలినడకన పర్యటిస్తూ....
# పనులను పరిశీలిస్తూ....

## కందుకూరు పట్టణంలో ఎమ్మెల్యే ఇంటూరి పర్యటన

### అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశం



**కందుకూరు పెన్ పవర్, జూన్ 6:**

నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (నుడా) ఆధ్వర్యంలో కందుకూరు మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం సాయంత్రం పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ అనూష, ఇంజనీరింగ్ అధికారులు, టిడిపి నాయకులతో కలిసి సుమారు 3 గంటలసేపు పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఆర్టీసీడిపో, వినాయకుడి గుడి, అభ్యుదయ పాఠశాల, పాతబ్యాంకు బజార్, త్యాగరాజస్వామి గుడి, కూరగాయల మార్కెట్ సెంటర్ వద్ద జరుగుతున్న పనులను దగ్గరుండి పరిశీలిస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటికే పూర్తయిన సీసీ రోడ్లను కూడా చూశారు. కాంట్రాక్టు ప్రకారం పనులు వేగంగా పూర్తి చేయించాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.



**పాత బైపాస్ రోడ్డు గురించి...**

ప్రభుత్వ ఏరియా వైద్యశాల నుంచి అంకమ్మ దేవాలయం వరకు పాత బైపాస్ రోడ్డు ను అభివృద్ధి చేయబోతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. రోడ్ల వెడల్పుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామన్నారు. రోడ్డుకు తూర్పువైపు కాలువపై స్లాబ్ వేసి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీగా మార్చుతున్నట్లు తెలిపారు. పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, పార్టీ నాయకులు రాయపాటి శ్రీనివాసరావు, కొత్తూరి వెంకట సుధాకర్, మురారిశెట్టి శ్రీకాంత్, గొంది నర్సింగరావు, వడ్డెళ్ళ రవిచంద్ర తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# ఎన్నికల్లో చెప్పిన ప్రకారం పేదలకు
# ఇళ్ల స్థలాలు -మంత్రి స్వామి





**పొన్నలూరు, పెన్ పవర్ జూన్ 6**

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శనివారం మండలంలోని చెన్నుపాడు గ్రామంలో ఎస్సీ కాలనీవాసులకు 18 మందికి మూడు సెంట్లతో కూడిన భూమిని మంత్రి స్వామి, మారి టైం బోర్డ్ చైర్మన్ సత్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇళ్ల స్థలాలు కావాలని అడగడం జరిగిందని అందులో భాగంగా చెన్నుపాడులో శుక్రవారం పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ గ్రామంలో ఈ స్థలాలు రాకుండా కొందరు అడ్డంకులు సృష్టించిన వాటిని అధిగమించి ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అంటే అభివృద్ధిని ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం ద్వారా మూడు సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు ప్రజలకు అందజేస్తున్నామని అన్నారు. చెన్నిపాడు సమీపంలో ఉన్న దేవస్థానముకు మూడు కోట్ల 24 లక్షలు మన ప్రభుత్వం వచ్చాక గుడి పునర్నిర్మాణం కోసం నిధుల మంజూరు చేశామని అన్నారు. పొగాకు



రైతులకు కేంద్ర మంత్రి ద్వారా మాట్లాడి సరైన మద్దతు ధర వచ్చేటట్లు చూస్తామని తెలిపారు. అనంతరం మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ యువగలం పాదయాత్ర సమయంలో ఒక మాట లోకేష్ దృష్టికి తీసుకొని వెళ్లి మాట ఇవ్వటం జరిగిందని తప్పకుండా సంగమేశం ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఆరోది ఇచ్చిన హామీ వలనే సంగమేశం ప్రాజెక్టుకు 164 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మంత్రి స్వామి ప్రాజెక్టు కొరకు చేశారని ఈ సందర్భంగా తెలిపారు. మన ప్రభుత్వం వచ్చాక విశాఖపట్నంలో గూగుల్ రాయలసీమలో రాయల్ ఎన్ఫీల్డ్ దాకా అన్ని పెట్టుబడులు మన ఆంధ్ర రాష్ట్రం వైపు చూస్తున్నాయంటే కేవలం మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు కారణమని అన్నారు ఆగిపోయిన అభివృద్ధి, మన భావితరాల భవిష్యత్తు కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఏ విధంగా కష్టపడు తున్నారు మీరే చూస్తున్నారని ఇచ్చిన హామీలన్నీ సూపర్ సిక్స్ పథకాలు అన్ని ప్రజలకు అందజేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో అందరూ కలిసికట్టుగా ఉండి రాబోయే స్థానిక ఎలక్షన్లో అన్ని పంచాయతీలు మనమే గెలుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు,ఏఎంసీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ, మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, కొండ్రకొంట శ్రీనివాసరావు, మండవ ప్రసాద్, గుమ్మళ్ల వెంకట్రావు, పల్లపోతు ప్రసాద్, మండవ మురళీమోహన్, వెన్నపూస రామిరెడ్డి, రమణారెడ్డి, మాల కొండారెడ్డి, రమణయ్య, నరేంద్ర, మధు కుమారి, ఉన్నం కొండలరావు, అనుమోలు సుధాకర్ బాబు,దాసరి కృష్ణారావు, మొరు బోయిన మాల్యాద్రి, గట్టు బోయిన మల్లికార్జునరావు, మన్నేం మల్లికార్జున, ఎంపీడీవో సుజాత, తాసిల్దార్ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో ఎల్లమందను పరామర్శించిన మాగుంట



**పొదిలి, పెన్ పవర్, జూన్ 6**

పొదిలిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవులూరి ఎల్లమందను ఒంగోలు పార్లమెంటు సభ్యులు మా గుంట శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఇటీవలనే ఎల్లమంద సతీమణి మాజీ జెడ్ పి టి సి ఆవులూరి నాగేశ్వరి తీర్థయాత్రలకు వెళ్లి కేదార్ నాథ్ వద్ద ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. ఈ సంఘటనను పునస్కరించుకొని పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి శనివారం నాడు పొదిలిలోని ఎల్లమంద స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఎంపీ శ్రీనివాసులు రెడ్డి ఎల్లమందను చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట తోపాటు పొదిలి ఏ ఎం సి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మాదాలవారిపాలెం సహకార సంఘం అధ్యక్షులు వై వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్, జిల్లా తెలుగుదేశం మైనార్టీ నాయకులు షేక్ రసూల్ మహమ్మద్, నాయకులు మీగడ ఓబుల్ రెడ్డి, షేక్ షబ్బీర్, జి. శ్రీకాంత్, ఎస్. నాగేశ్వరరావు, తానికొండ వెంకట్రావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో ఎమ్మెల్యేలను కలసిన వరికుంట్ల అనిల్





**పొదిలి, పెన్ పవర్, జూన్ 6**

పొదిలిలో మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి లను రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ కలుసుకున్నారు. శనివారం నాడు స్థానిక విశ్వనాథపురం లోని గొట్టిపాటి సూరి నివాసంలో ఆయా ఎమ్మెల్యేలను అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, నారాయణరెడ్డి లు అనిల్ కుమార్ తో పలు విషయాలు మాట్లాడారు. ఎమ్మెల్యేలను కలసిన వారిలో వరికుంట్ల అనిల్ కుమార్, సురేఖ దంపతులతో పాటు ఐకాన్ స్టార్ వరికుంట్ల నిరంజన్, మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మారం వెంకటరెడ్డి, గుడ్ల గట్టు గ్రామ సర్పంచ్ పి. సుఖదేవ్, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు గిద్దలూరి శ్రీకాంత్, ఎస్సీ సెల్ నాయకులు ముక్కెర కిరణ్ తదితరులు ఉన్నారు.

# గిద్దలూరు ఇంచార్జ్ ఎబిసిడబ్ల్యూగా సొమ్లీ బాయ్



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 6**


గిద్దలూరు బిసి సహాయ సంక్షేమాధికారిగా సొమ్లీబాయ్ ని ఇన్చార్జిగా నియమిస్తూ మార్కాపురం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు . ఆమేరకు సొమ్లీబాయ్ శనివారం నాడు గిద్దలూరు ఎబిసిడబ్ల్యూ కార్యాలయంలో భాధ్యతలు శ్వీకరించారు. ప్రస్తుతం సొమ్లీబాయ్ కంభం బిసి బాలికల హాస్టల్ వసతి గృహ సంక్షేమాధికారిగాపనిచేస్తూ గిద్దలూరు ఎబిసిడబ్ల్యూ గా భాధ్యతలు నిర్వహించనున్నారు. ఇంత వరకు గిద్దలూరు బిసి సహాయ సంక్షేమ అధికారిగా పనిచేస్తూన్న దమ్మాల హరిప్రసాధారావు మే 31న పదవి విరమణ చేయటం తో సొమ్లీబాయ్ ని ఇంచార్జ్ గా నియమించారు . ఆమెకు వసతి గృహాలు సంక్షేమాధికారులు బొకేతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందించిన వేసవి శిబిరం

## విద్యార్థులకు ముగిసిన వేసవి శిక్షణ

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 6**

విద్యార్థుల విజ్ఞాన వికాసానికి గ్రంథాలయాలు జ్ఞాన నేత్రాలుగా దోహదపడుతున్నాయని శాఖ గ్రంథాలయ గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కర్ రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సి.ఎస్.పురం శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో ఏప్రిల్ 28వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు అనగా 40 రోజులపాటు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం శనివారం విజయవంతంగా ముగిసింది.వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులకు పలు అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించారు. చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్, గణిత నైపుణ్యాలు, డ్రాయింగ్, నీతి కథల రచన, ప్రముఖుల జీవిత చరిత్రల పఠనం, తెలుగు వ్యాకరణం, బాలల గేయాలు తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చారు. అలాగే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెంపొందించే లక్ష్యంతో వివిధ రకాల ఆటల పోటీలు, పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.శిబిరం ముగింపు సందర్భంగా వివిధ పోటీల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు అలాగే వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు రిటైర్డ్ ఉద్యోగి పిట్టా రంగస్వామి ప్యాడ్లు,



పెన్నులు, పెన్సిళ్లు, నోట్బుక్స్ పంపిణీ చేసి అభినందించారు.ఈ సందర్భంగా ఆళ్ల భాస్కర్ రావు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు విజ్ఞానాన్ని కూడా పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఉపయోగపడే అనేక రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి



ఒక్కరూ కొంత సమయాన్ని కేటాయించి గ్రంథాలయాన్ని వచ్చే అలవాటు చేసుకోవాలని సూచించారు అనంతరం వేసవి విజ్ఞాన శిబిరమునకు సహకరించిన బోధన సిబ్బందికి దాతలకు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కర్ రావు, రిటైర్డ్ ఉద్యోగి పిట్టా రంగస్వామి, ఈర్ల లక్ష్మీనారాయణ, సి హెచ్ భారతి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలి

## -వైకాపా జిల్లా అధికార ప్రతినిధి బద్దపూడి జయరావు

**కందుకూరు పెన్ పవర్, జూన్ 6**

నువ్వు దొంగంటే ! నువ్వు దొంగ ! అనే విమర్శలు సమకాలీన రాజకీయాలకు సరికాదు,సమాజ నిర్మాణంలో పాలకుల పాత్ర కీలకమైనది అని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి బద్దిపూడి జయరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం లో ఉన్నవాళ్లు ప్రజలకు మేలు చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలే తప్ప, జరిగిపోయిన ప్రభుత్వాలమీద బురద చల్లడమే ప్రధాన ఎజెండా గా ప్రవర్తించడం సరైన విధానం కాదు అని అన్నారు. ఒకవేళ ఎన్నికల వాగ్దానాలు ప్రజలు అడిగినప్పుడు, ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండడం తప్పు కాదు కదా! అని అన్నారు. చంద్రబాబు నాయుడు గత



ఎన్నికల సమయం లో ప్రజలు అడగకుండానే వరాల జల్లులు కురిపించారు. నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన విప్లవాత్మకమైన నిర్ణయాల వల్ల అమ్మ ఒడి, నాడు-నేడు, గ్రామ సచివాలయాల వ్యవస్థ, వాలంటరీ విధానం, ఇంగ్లీష్ మీడియం స్కూల్స్, డిజిటల్ బోర్డ్స్,రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ లు, 17 మెడికల్ కాలేజీలు, రైతులకు గిట్టుబాటు ధర, వాహన మిత్ర, మత్స్యకార భరోసా, అవ్వాతాతలకు ఇంటివద్దనే ఫ్రెన్షన్, రేషన్, ఫీజురియంబర్స్ ఇలా చెప్పుకుంటూ పోతే , ఎన్నో పథకాలు, మరెన్నో! ప్రజా ప్రయోజనకర కార్యక్రమాలు చేపట్టారు అని అన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఎవ్వరు అడగకుండానే, జగన్ కంటే! గొప్ప పథకాలు ఇస్తామని, వాలంటరీలకు 10,000 ఇస్తామని, ఆడబిడ్డలకు నెలకు1500, బీసీ మహిళలకు 50 ఏళ్లకే పెన్షన్ విధానం ప్రవేశ పెడతామని, తల్లికి వందనం పథకం తో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే ! అంత మందికి 15000 ఇస్తామని హామీ ఇచ్చారు. జగన్ రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తున్నాడని,మమ్మల్ని గెలిపిస్తే,మా ప్రభుత్వం వచ్చిన వెంటనే సంపద సృష్టించి ప్రజలకు పంచుతాం అని వాగ్దానం చెయ్యడం అన్ని పత్రికలకు,టీవీ చానళ్ల కు,లక్షలాది ప్రజల కు తెలిసిన విషయమే! అని అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తుంది. ఇచ్చిన హామీలు నెరవేర్చమని ప్రజలు, ప్రతిపక్షాలు అడుగుతుంటే ! చెల్లి, తల్లి, గొడ్డలివేటు, లడ్డు అని డైవర్షన్ పాలిటిక్స్ తో కాలయాపన చేస్తున్నారని, ప్రతి పక్షాలు అడిగితే! అడిగిన విషయాలకు సమాధానం చెప్పకుండా! ప్రజల్ని తప్పుదోవ పట్టించడం ప్రజాస్వామ్యమా! దాన్ని జవాబుదారీతనం అంటారా! మీరు చెప్పిన మాటలే, మీరు ఇచ్చిన హామీలే, అడిగితే ఎదురు దాడి చెయ్యడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజలకు సమాధానం చెప్పి తీరాల్సిందే ! అని అన్నారు. ఏ దేశం లోనైనా,ఏ రాష్ట్రంలో నైనా ప్రతిపక్షాలు విమర్శిస్తాయి. విమర్శించినప్పుడే, పాలకపక్షాలు జాగ్రత్త పడతాయి. తద్వారా ప్రజలకు మేలుజరుగుతుంది అని అన్నారు. అందరం ఒకరినొకరు గౌరవించుకోవాలి.రాజకీయ నాయకులు కూడా మంచి భాష తో హుందాగా విమర్శించుకోవాలి తప్పులేదు.ఉన్నది ఉన్నట్లుగా ముద్రించే కార్బన్ పేపరు చేసే పని పత్రికలు,మీడియా ప్రత్యేక భాధ్యతగా,గౌరవంగా భావించాలి.అప్పుడే సంస్కారవంతమైన సమాజం ఏర్పడుతుంది అని డాక్టర్ బద్దిపూడి జయరావు అన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన నెమలిగుండ్ల రంగనాయక క్షేత్రం





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 6**


రాచర్ల మండలం జెపి చెరువు గ్రామం సమీపంలో నల ప్రకృతి సౌందర్యాల మద్య వెలసిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి క్షేత్రం భక్తులతో కిటకిట లాడిందిమల్ల .ఎండలను సైతం లెక్కచేయకుండా భక్తులు క్షేత్రానికి తరలివచ్చారు . శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి కి శనివారం. ఉదయం అభిషేకం అనంతరం అలంకారం చేసి భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేశారు. సుమారు 30,000 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు .భక్తులకు తీర్థ ప్రసాదములు అర్చకులు అందజేశారు. స్వామీ దర్శనసానికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయకమిటీ ఏర్పాట్లు చేసింది. భక్తులు సౌకర్యార్థమై మజ్జిగ పంపిణీ దేవస్థానం తరుపున పంపిణీ చేశారు . ఒక్క శనివారం మాత్రమే ఆలయాన్ని తెరుస్తారు . నేమలిగుండ్ల రంగడు ఈప్రాంత వాసుల ఇలావేలుపు, భక్తుల కొంగుబంగారం, ఒక శనివారం నాడు మాత్రమే ఆలయం తెరవడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. ఈసందర్భంగా కొందరు భక్తులు స్వామికి సేవ చేస్తారు ఈ సేవ గగుర్పాటు కలిగిస్తుంది. , ఈ సేవ అగ్నితో చేలాగాటమే . అందుకే నియమ నిష్ఠలతో నిర్వహిస్తారు. భక్తులు కూడా అత్యంత నియమ నిష్ఠలతో తరలి వస్తారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ , కార్యనిర్వహణ అధికారి పర్యవేక్షించారు.

# మధ్యాహ్న భోజన పథకం అమలులో నాణ్యత పాటించాలి

## డిప్యూటీ డిఈఓ శ్రీనివాసులు రెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 6**

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలులో కుకింగ్ ఏజెన్సీలు జాగ్రత్తలు పాటించాలని డిప్యూటీ డిఇఓ ఎం శ్రీనివాసులురెడ్డి అన్నారు మండల కేంద్రంలోని సి ఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం కుకింగ్ ఏజెన్సీల మహిళలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ



కార్యక్రమం నకు డిప్యూటీ డిఇఓ శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అనేక రాష్ట్రాలలో అమలులో లేనంత నాణ్యమైన మెనూ మన రాష్ట్రంలోనే అమలవుతుందన్నారు వారానికి ఐదు కోడిగుడ్లు, చిక్కీలు, రాగి జావ తో పాటు రోజుకొక మెనూ అమలు చేస్తున్నామన్నారు పరిశుభ్రమైన ప్రాంతంలోనే విద్యార్థులకు ఎండిఎం అమలు చేయాలని సూచించారు వంట చేసే ప్రాంతం విద్యార్థులు తినే ప్రాంతం చాలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు పోషకాహార లోపం లేకుండా చూడాలన్నారు కుకింగ్ ఏజెన్సీల మహిళలు చాలా పరిశుభ్రంగా ఉండేలా భోజనం పిల్లలకు అందించాలని సూచించారు శిక్షణా కార్యక్రమంలో ఎంఈఓ లు జె. ప్రసాద రావు, రాజాల కొండారెడ్డి, సిబ్బంది దీప్తి, ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# పివి కృష్ణారావు ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిరావాలి

## బిజెపి నాయకులకు ఆహ్వాన పత్రికలు అందజేసిన మాదినేని లక్ష్మణ్ యాదవ్





**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 6**

మండలంలోని రేగులచెలక, నల్లమడుగుల, చెర్లోపల్లి, కోవిలంపాడు, అయ్యలూరివారిపల్లి గ్రామాలలో శుక్రవారం రాష్ట్ర బిజెపి మాజీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాదినేని లక్ష్మణ్ యాదవ్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మార్కాపురంలో నిర్వహించనున్న జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు పి.వి. కృష్ణారావు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను గ్రామాల్లో బిజెపి సీనియర్ నాయకులు సాదు వెంకటేశ్వర్లు, పెద్దిరెడ్డి రమణారెడ్డి, రాజేష్, పెనుమాల చెన్నయ్యతో పాటు మరియు పలువురు పార్టీ నాయకులను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేసి ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమంను విజయవంతానికి సహకరించాలని కోరారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాదినేని లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న పి.వి. కృష్ణారావును జిల్లా అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం నియమించడం కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని కలిగించిందన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లా కేంద్రం మార్కాపురంలో జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు మరింత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గ్యాస్ ఏజెన్సీల తనిఖీ

## తహశీల్దార్ ఆంజనేయరెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 6**

మండల తహశీల్దారు ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్యాస్ ఏజెన్సీలపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో గ్యాస్ సిలిండర్ల నిల్వ, పంపిణీ విధానం, రికార్డుల నిర్వహణ, వినియోగదారులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు తనిఖీల సందర్భంగా రెవెన్యూ శాఖకు చెందిన విఆర్ఓ లు వై పి రంగయ్య, రంగస్వామి, ఆంజనేయులు తహశీల్దారు గతో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా గ్యాస్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయా అనే అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు ఎలాంటి అక్రమాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని తహశీల్దారు తెలిపారు.



# సహకారం సమన్వయంతో నారసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**వివిధ శాఖల అధికారులతో ధర్మకర్తల మండలి సమీక్ష -భక్తుల సౌకర్యం మౌలిక సదుపాయాలు కల్పన శాంతి భద్రతల పై ప్రత్యేక దృష్టి.**

**బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యేందుకు భక్తులు, నిర్వాహకులు, సహకరించాలి.**





**ధర్మకర్తల మండలి సమన్వయ సమావేశం లో చర్చించిన అధికారులు**

**సింగరాయకొండ,జరుగుమల్లి జూన్ 6, పెన్ పవర్**

భక్తుల కొంగు బంగారు యోగానంద లక్ష్మి నారసింహ క్షేత్రం శ్రీ వరాహ లక్ష్మి నారసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 24 నుండి జూలై 5 వరకు నిర్వహించేందుకు సన్నద్ధం అయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మ కర్తల మండలి, చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు శనివారం ఆలయం లోని తన ఛాంబర్ లో దేవాదాయ ధర్మాదాయ శాఖ రెవెన్యూ , పోలీస్, మండల పరిషత్, వైద్య ఆరోగ్య,విద్యుత్ శాఖ ల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రం లో కొలువు దీరిన లక్ష్మి నారసింహ స్వామి ఈ ప్రాంత ప్రజలకు కొంగుబంగారు గా భక్తులు విశ్వాసంతో ఉంటారు. ఈ ప్రాంతం లో జరిగే నారసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా శాంతి భద్రతల సమస్య లు తలెత్తకుండా అన్ని శాఖల సమన్వయం సహకారం తో నిర్వహించాలని కోరారు. ప్రత్యేకించి పారిశుధ్యం, మరుగుదొడ్లు, వైద్య ఆరోగ్యం, శాంతి భద్రతలు, మౌలిక సదుపాయాలు కల్పించడం లో ప్రతి శాఖ తమ సహకారం అందించాలని చైర్మన్ కోరారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు, ప్రజలు దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆలయ ధర్మకర్తల మండలి కి సహకరించాలని కోరారు. గత బ్రహ్మోత్సవాల అనుభవాలను పరిగణన లోకి తీసుకుని అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖ ల పరిధిలో అవసరమైన వసతులు కల్పించాలని సేవలు అందించాలని కోరారు. పదకొండు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలి చైర్మన్ కోరారు.సమన్వయ సమీక్ష సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి పాతకోట కృష్ణవేణి, సింగరాయకొండ తహసీల్దార్ ఎన్ వి బి రాజేష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీహరి, ఎం డి ఓ జయమణి, వైద్య అధికారి డా వంశీధర్,ఎస్సై సుధీర్ కుమార్,విద్యుత్ అధికారి సాంబశివ రావు,ఆలయ అర్చకుడు ఉదయగిరి శేష లక్ష్మి నారసింహ చార్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి, దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అధికారులు సిబ్బంది స్వామి దర్శనం చేసుకున్నారు.

# హోమ్‌కేర్ నర్స్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం


**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 06**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఖతార్ దేశంలోని దోహా నగరంలో హోమ్‌కేర్ నర్స్ ( రిజిస్టర్డ్ నర్స్ ) ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రకాశం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జె. రవితేజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగాలకు బి.ఎస్సీ నర్సింగ్ లేదా జీఎన్ఎం నర్సింగ్ విద్యార్హత కలిగి, రిజిస్ట్రేషన్ అనంతరం కనీసం రెండు సంవత్సరాల అనుభవం ఉన్న పురుష.. మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 21 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు ఖతార్ 5,250 (సుమారు రూ.1.30 లక్షలు) జీతం అందించబడుతుందని తెలిపారు. అదనంగా ఉచిత వసతి, వైద్య సేవలు, రవాణా సౌకర్యం, ఉచిత వీసా, విమాన ప్రయాణ ఖర్చులను యజమాని భరిస్తారని, సంవత్సరానికి 20 రోజుల సెలవు కూడా కల్పించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు పాస్‌పోర్ట్, అనుభవ ధ్రువపత్రం, విద్యార్హత సర్టిఫికెట్లు, గుడ్ స్టాండింగ్ సర్టిఫికెట్ గ్రాడ్యుయేషన్ అటెస్టేషన్ పత్రాలు సమర్పించాలని, డేటా ఫ్లో, ప్రోమెట్రిక్ పరీక్షలు తప్పనిసరి అని పేర్కొన్నారు. దరఖాస్తుల నమోదు చివరి తేదీ 08 జూన్ 2026 కాగా, ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు 09, 10 జూన్ 2026 తేదీలలో నిర్వహించబడతాయని తెలియజేశారు.ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు తమ రెజ్యూమ్‌నుకు పంపవచ్చు అని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు: 9988853335, 8712655686, 8790 118349, 8790117279 ను సంప్రదించవలసినదిగా కోరారు. అర్హత కలిగిన నర్సింగ్ అభ్యర్థులు ఈ అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి రవితేజ కోరారు.

# అంగరంగ వైభవంగా గంగమ్మ తల్లి గ్రామోత్సవం

**సి.ఎస్.పురం, పెన్ పవర్ జూన్ 6**

మండల కేంద్రంలోని సి.ఎస్.పురం డీజీ పేట రోడ్డులో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో తృతీయ వార్షికోత్సవ వేడుకలు సందర్భముగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం గ్రామోత్సవం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.వేడుకల్లో భాగంగా అష్టదిక్పాలక మండపారాధన, నవగ్రహ మండపారాధన, శక్తిదేవతా మండపారాధన వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతిలో పూజలు జరిపి అమ్మవారికి విశేష అలంకరణ చేశారు.సాయంత్రం గ్రామోత్సవం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. మేళతాళాలు, భక్తి గీతాలు, బాణాసంచా శబ్దాల మధ్య జరిగిన ఈ గ్రామోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామస్తులు తమ ఇండ్ల ముందు అమ్మవారికి వారు పోసి స్వాగతం పలికారు.అమ్మవారి దర్శనం కోసం పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.





# ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలి - డిఇఓ రేణుక

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 06**

ఒంగోలు పట్టణంలోని పివిఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జ్ఞానప్రకాశ్ 6 రోజుల ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి రేణుక సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొంటున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రాథమిక చదవడం, రాయడం, గణిత నైపుణ్యాల అభివృద్ధికి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. అలాగే మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, వినూత్న కార్యక్రమాలను తల్లిదండ్రులకు తెలియజేసి మరింత మంది విద్యార్థులను ఆకర్షించాలని సూచించారు. గతంలో నిర్వహించిన 75 రోజుల జిఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, విద్యార్థుల అభ్యాస ఫలితాల్లో గణనీయమైన పురోగతి నమోదైందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రస్తుత శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థుల మరలింపునకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించే విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ డి. వెంకారెడ్డి, మద్దిపాడు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, జరుగుమల్లి మండల విద్యాశాఖ అధికారి నాగేంద్రవదన్, రాష్ట్ర వనరుల వ్యక్తులు, జిల్లా వనరుల వ్యక్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఒకే నంబర్ తో రెండు ట్రాక్టర్ లు
# పెన్ పవర్ వార్త పై స్పందించిన రవాణా శాఖ

**అక్రమాలకు పాల్పడి ట్రాక్టర్లకు సీలు జరిమానా విధింపు**







**జరుగుమల్లి, జూన్ 6. పెన్ పవర్**

ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా ఆదేశాలు ఇచ్చినా క్షేత్ర స్థాయిలో మాత్రం నియంత్రణ యంత్రాంగం తన బుద్ధి వీడడం లేదు. ఆన్ వార్తకు ఒంగోలు రవాణా శాఖ స్పందించింది. కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం లో పాలిటి పరీవాహ గ్రామాల నుండి అక్రమ పద్ధతిలో ఇసుక అక్రమ రవాణా కి దారులు తెరిచారు. ట్రాన్స్ పోర్ట్ అధికారుల, పోలీస్ ల, నియంత్రణ అధికారుల ఉదాసీన వైఖరి తో ఒకే నంబర్ ఎ పి 27 టి టి 5210 తో రెండు ట్రాక్టర్ ల తో జోరుగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు వచ్చిన వార్త తో స్పందించిన అధికారులు ఎట్టకేలకు శనివారం ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఒకె నంబర్ పై రెండు ట్రాక్టర్ లు చెలామణి అయితే ఏదైనా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటే జరిగే మద్యానికి బాధ్యులు ఎవరు అవుతారు అన్న అంశాలతో సహాయ రవాణా అధికారి జయ ప్రకాష్ ఎట్టకేలకు చర్యలు చేపట్టి ట్రాక్టర్ సీజ్ చేసి జరిమానా విధించారు.

# అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ త్వరలో

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 6**

త్వరలో అన్నదాత సుఖీభవ - పీయం కిసాన్ పథకం 2026-27 మొదటి విడత లబ్ధి విడుదల ఉంటుంది , దీనికి సంబంధించి కొత్తగా వెబ్ ల్యాండ్ లో ఆధార్ మ్యాప్ చేయించుకున్నవారి వాలిడేషన్ రాష్ట్ర స్థాయిలోనే చెయ్యడం జరుగుతుందని.ఇంకా ఎవరైనా పొలానికి ఆధార్ లింక్ చేసుకోవాల్సిన వారు ఉంటే త్వరగా రెవిన్యూ శాఖ వారిని సంప్రదించి లింక్ చేసుకున్న ఎడల ఈ పథకంలో లబ్ధిదారులు అవుతారని మండలం వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరం మొదటి విడత తరువాత బతికివున్నా కూడా డెత్ అని వచ్చినవారి వివరాలు , ఇన్కమ్ టాక్స్ అని రిజెక్ట్ చేయబడి ఇన్కమ్ టాక్స్ కట్టని వారి వివరాలు మాత్రం గ్రామా స్థాయి నుండి సేకరించి , జిల్లా స్థాయి డి ఏ ఓ ద్వారా కమిషనరేట్కు పంపించమని ఉన్నారు అటువంటివారు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి మీ వివరాలు ఇచ్చినయెడల ఆ జాబితా పై అధికారులకు పంపించి మీరు ఈ పథకంలో లబ్ధిదారులు అయ్యే విధంగా చూడటానికి అవకాశం ఉంటుందన్నారు.




# ఎమ్మెల్యే రాజును కలసిన మైనారిటీ నేత రసూల్



**పొదిలి, పెన్ పవర్, జూన్ 6**

మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజు ను జిల్లా తెలుగుదేశం మైనారిటీ విభాగపు అధ్యక్షులు షేక్ రసూల్ కలిశారు. శనివారం నాడు స్థానిక విశ్వనాథపురం లోని గొట్టిపాటి సూరి నివాస గృహంలో మడకశిర ఎమ్మెల్యే రాజును రసూల్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రసూల్ ఎమ్మెల్యే రాజును శాలువాతో సత్కరించారు.


# గంగమ్మ తల్లి దేవస్థానంలో పూజలు చేసిన కదిరి పార్ధసారధి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 6**

సియస్ పురం గ్రామం లోని డిజిపేట రోడ్డు లో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం మూడవ వార్షికోత్సవ వేడుక శనివారం జరిగింది.ఈ వేడుకలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ కదిరి పార్ధసారధి పాల్గొని ప్రత్యేక పూజలు చెశారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు పార్ధసారధి ని శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ సభ్యులు మేకల శ్రీనివాసులు, నన్నసాని గుంటయ్య,ఇర్ల విరాంజనేయులు,మేకల బాలు,చిరంజీవి,నిమ్మల శ్రీనివాసులు, ఆలా చిన్న వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సాహితీవేత్త నెమ్మానికి సత్కారం




**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 06**

చైతన్య సారస్వత పరిషత్, శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో శనివారం రాజమహేంద్రవరంలో రెండు రోజులపాటు జరిగే 7వ ప్రపంచ సాహిత్య మహాసభలు ఘనంగా ప్రారంభమైనాయి. ఇందులో ఒంగోలుకు చెందిన సాహితీవేత్త నెమ్మాని సీతారామమూర్తి కవిత్వ పఠనము, పత్ర సమర్పణ లో పాల్గొన్నారు. పర్యావరణం గురించి, తెలుగు భాష గురించి వివరంగా తన అభిప్రాయాలు ప్రకటించారు. గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ అధ్యక్షుడు కే వి వి సత్యనారాయణ రాజు, కళావేదిక అధ్యక్షుడు కత్తి మండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం హాజరైన ఇతర ప్రముఖులు నెమ్మానిని ఘనంగా సత్కరించారు.

# తిరుమల శ్రీవారి సన్నిధిలో బోయళ్ల నారాయణరెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 6**

తిరుమలలోని కలియుగ దైవమైన శ్ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి శనివారం ఉదయం బ్రేక్ దర్శనం ద్వారా ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీవారి ఆశీస్సులు పొందారు. దర్శనం అనంతరం ఆయన ఆలయ ప్రాంగణంలో కొంతసేపు భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



## వరి విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోండి.

✷ సంతారి సచివాలయంలో రైతులకు వరి విత్తనాలు పంపిణీచేసిన అరకు అసెంబ్లీ ఐ.టిడిపి అధ్యక్షులు జన్ని.వెంకటరమణ



**హుకుంపేట పెన్ పవర్ జూన్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం సంతారి సచివాలయం పరిధిలోని రైతు సేవా కేంద్రం లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వరివిత్తనాల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు ఇందులో భాగంగా అరకు అసెంబ్లీ ఐటీడీపీ అధ్యక్షులు జన్ని.వెంకటరమణ హారులైన రైతులకు సబ్సిడీ వరి విత్తనాలు ఢ పురుగుల మందు పంపిణీ చేశారు, రైతులు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలను సద్వినియోగంచేసుకొని అధికదిబడిసాధించాలని ఆయన సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది అగ్రికల్చర్ అసిస్టెంట్ మోహన్, డి.ఎ, గోవింద్ మాజీ కోపరేట్ డైరెక్టర్ టమకే నూకరాజు, పేసా సెక్రెటరీ బోయిని చిన్నయ్య, గ్రామస్తులు అర్హులైన రైతులు తదితరులు పాల్గొన్నారు

## చామగేడ్డలో విరగకాసిన పనస చెట్టు

✷ ఒకే చెట్టుకు వందలాది పనసకాయలు.. గ్రామస్థులను ఆకట్టుకుంటున్న అరుదైన దృశ్యం



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూన్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం చామగడ్డ గ్రామంలో ఓ పనస చెట్టు విరగకాసి స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. చెట్టు మొదలు నుంచి కొమ్మల వరకు వందలాది(300పైన) పనసకాయలు కాసి అరుదైన దృశ్యంగా కనిపిస్తోంది.ప్రస్తుతం ఈ చెట్టు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా మారింది. చెట్టుకు ఇంత భారీ స్థాయిలో పనసకాయలు కాయడం చాలా అరుదైన విషయమని గ్రామ పెద్దలు చెబుతున్నారు. చెట్టు నిండా పచ్చని పనసకాయలు వేలాడుతుండటంతో ప్రకృతి ప్రేమికులు, రైతులు ఆసక్తిగా వీక్షిస్తున్నారు.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ పనస చెట్టు ప్రతి ఏడాది మంచి దిగుబడిని ఇస్తున్నప్పటికీ, ఈసారి మాత్రం గతంలో ఎన్నడూ లేనంతగా కాయలు కాసిందని పేర్కొన్నారు. అనుకూల వాతావరణ పరిస్థితులు, చెట్టు ఆరోగ్యవంతంగా ఉండటమే ఇందుకు కారణమై ఉండవచ్చని భావిస్తున్నారు.చెట్టుకు కాసిన పనసకాయలతో చామగడ్డ గ్రామంలో ప్రకృతి అందాలు మరింత ఇనుమడించాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ విరగకాసిన పనస చెట్టును చూసేందుకు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఆసక్తి చూపుతున్నారు.

## గ్రంథాలయాల్లో ఘనంగా ముగిసిన విజ్ఞాన శిబిర కార్యక్రమాలు



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 6 :** సంతబొమ్మాలి శాఖా గ్రంథాలయం లో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమాన్ని శనివారం గ్రంథాలయ అధికారి కె .రామకృష్ణ నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పిఎసిఎస్ అధ్యక్షులు కూ చెట్టి కాంతారావు ,కాంట్రాక్టర్ తంగి సింగమయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాఠకులు చైతన్య, కృష్ణ, వెంకట్రావు సహాయకుల బాబురావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలిలో : టెక్కలి గ్రంథాలయంలో జరిగిన ముగింపు కార్యక్రమం లో ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు శనివారం బహుమతులు, సమ్మర్ క్యాంపు సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బి. రూపవతి, రిటైర్డ్ ఉపాధ్యాయులు గుజ్జు వెంకటరెడ్డి, రిటైర్డ్ లైబ్రేరియన్ లు తమిళ్ వెంకటరావు, గున్న ప్రసాదరావులు,గవరయ్య, ఆర్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

నందిగాం లో : నందిగాం గ్రంథాలయంలో కూడా శనివారం ముగింపు కార్యక్రమం లో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎస్ ఉదయ్ కిరణ్ ,టిడిపి యువ నాయకులు కొన్ని సతీష్ కుమార్, ప్రదీప్ కుమార్, లోకేష్, బి మోహన్ రావు, సహాయకురాలు రాము లమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు భారీగా తరలిన టీడీపీ శ్రేణులు





**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 6**

కనిగిరిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు శనివారం భారీ సంఖ్యలో తరలివెళ్లారు. కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని 23 పంచాయతీల నుంచి ప్రత్యేక వాహనాల్లో కార్యకర్తలు బయలుదేరారు.ఈ సందర్భంగా కోవిలంపాడు గ్రామంలో పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి సూచనలతో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో మరింత విస్తృతంగా చాటిచెప్పేందుకు ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, తెలుగు యువత నాయకులు మన్నేపల్లి కార్తీక్ నాయుడు, అట్లూరి రామకృష్ణంరాజు, జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ డైరెక్టర్ కోనంగి వెంకటకొండయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, బిజెపి మాజీ రాష్ట్ర ఓబిసి మోర్చా సభ్యులు మాదినేని లక్ష్మణ్, క్లస్టర్ ఇంచార్జి షేక్ రజ్జబ్ భాషా, బూత్ కన్వీనర్ నన్నసాని రమేష్, రేనాటి వెంకటేశ్వర్లు, దొనపాటి మోహన్ రెడ్డి, కాలువ నరసయ్య, యూనిట్ ఇన్చార్జీలు అక్బర్, చావా చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ కొండయ్య, సందలూరి బాలకాశయ్య, పోలవరపు గురవయ్య, షేక్ షాను, బిజెపి నాయకులు పెద్దిరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ నేత పాలస్ వర్ధంతి వేడుకలు



**కందుకూరు పెన్ పవర్, జూన్ 6:**

నిరుపేద ప్రజల కోసం ఉద్యమ బాట పట్టి తుదిశ్వాస వరకు ఎర్ర జెండా నీడలో అనేక శ్రామికుల పక్షాన పోరాడిన యోధుడు కామ్రేడ్ సుదర్శి పాలస్ అని ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకయ్య అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ సుదర్శి పాలస్ 11 వ వర్ధంతి వేడుకలు సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు రావుల వెంకయ్య మాట్లాడుతూ కామ్రేడ్ సుదర్శి పాలస్ తుది శ్వాస వరకు నమ్ముకున్న కమ్యూనిజం సిద్ధాంతంలో ఎర్రజెండాను ముద్దాడి అమరుడైన కమ్యూనిస్టు యోధుడు అని అన్నారు. సుదర్శి పాలస్ లాంటి గొప్ప పోరాట వీరుడి 11వ వర్ధంతిని జరుపుకొని ఆయన చేసిన పోరాటాలను ఈనాటి కమ్యూనిస్టులకు వివరించటం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. పాలస్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం నేటి కమ్యూనిస్టులకు ఉందని ఆయన అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా అందరి మనసులలో నిలవటం అందరికీ సాధ్యం కాదని అలాంటి వారిలో పాలస్ ఉండడం మన కందుకూరు ప్రాంతం అదృష్టమని ఆయన అన్నారు. పాలస్ తన పోరాటాలు తనతోనే అంతమవుకుండా కుటుంబానికి సైతం ఉద్యమాల ఓనమాలు దిద్ది వారిని సైతం ప్రజాసేవకే అంకితం చేయటంలో ప్రధమ పాత్ర పోషించటం ప్రతి ఒక్కరు గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. అలాంటి ఆయన ఆశయాలను ముందుకు తీసుకొని పోవటమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అని ఆయన తెలిపారు. ఆరు దశాబ్దాల క్రిందటే ఉన్నత విద్య అభ్యసించి ప్రజల కోసం ఉన్నత ఉద్యోగాలను వదిలి ఉద్యమ బాట పట్టిన పోరాట యోధుడు పాలస్ అని అన్నారు. బలహీన వర్గాల సమస్యల పరిష్కారం పెత్తందారుల ఆగడాలను అరికట్టాలన్న లక్ష్యం ఉన్న భావజాలంతో తుదిశ్వాస వరకు పోరాడిన వ్యక్తి పాలస్ అని అన్నారు. ఆయన పోరాటాలు ఆనాటికి ఈనాటికీ ఎంతోమందికి స్ఫూర్తినిచ్చిన నిజమైన కమ్యూనిస్టు పోరాట యోధుడు పాలస్ అని అన్నారు. ముందుగా పాలస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, సహాయ కార్యదర్శి పి.బాలకోటయ్య, ఏ ఐ టి యు సి నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనందమోహన్, సిపిఐ నాయకులు ఉప్పుటూరి మాధవరావు, లక్ష్మీనారాయణ బొల్లోజుల బాల బ్రహ్మచారి ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు చేవూరి దుర్గాప్రసాద్, బొజ్జా చంద్రమోహన్, కోటేశ్వరరావు, కుంచాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవశీలో ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 6**

కనిగిరి ఒంగోలు బస్టాండ్ ప్రాంగణంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి కేంద్ర ఆహార శుద్ధి, పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ , హోమ్ శాఖ, విపత్తు శాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి, హోంమంత్రిని కలిసిన టిడిపి నాయకులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 6**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి శనివారం విచ్చేసిన కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మరియు రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత లను టిడిపి నాయకులు తోడేటి గోపి, శ్రీనివాస్ వర్మ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.





## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం - ఏపీఈజేయూ

జిల్లా అధ్యక్షుడు ఏ. సుబ్బారావు

- ఘనంగా ఏపీఈజేయూ జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం






**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 06**

ఒంగోలు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ నూతన జిల్లా అధ్యక్షుడిగా ఉదయ అక్షరం దినపత్రిక ఎడిటర్ అడ్డగబొట్టు సుబ్బారావు ఎన్నికయిన సంగతి విదితమే. ఒంగోలు ఎంసీఏ భవన్లో శనివారం ఏపీ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా పాటుపడతానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల కుటుంబాల రక్షణకు ప్రభుత్వ తోడ్పాటు తీసుకొస్తానని, చిన్న పత్రికల బలోపేతంలో యూనియన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నూతన కార్యవర్గాన్ని గౌరవాధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జి. మల్లికార్జున రెడ్డిల పుట్టినరోజు కావడంతో ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు టి. శైలజ సూర్య జ్యోతి వార్తలు, ప్రధాన కార్యదర్శి జి. మల్లికార్జున రెడ్డి కలం తీర్పు కార్యదర్శి ఈర్ల శ్రీనివాసరావు ఆంధ్ర కలం, కోశాధికారి బి. సంజీవరావు స్వాతి కిరణం, పలువురు జర్నలిస్టుల పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే సెమినార్ ను జయప్రదం చేయండి

-బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు పెన్ పవర్, జూన్ 6:**

గడచిన రెండేళ్ల తెలుగుదేశం నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయక పోగా ప్రజలను నమ్మించి వెన్నుపోటుపొడిచిన కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ సెమినార్ ను ఈనెల 8న ఉదయం 10గంటల నుండి స్థానిక పామూరు రోడ్ లోని ఎస్ వి ఎస్ కళ్యాణమండపం లో నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సెమినార్ లో యువత,మహిళలు, రైతులతోపాటు అన్ని వర్గాలకు చేసిన మోసాలను వివరించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ వలన ఇబ్బందులు పాలైన అన్ని వర్గాల ప్రజలు విరివిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నిరుద్యోగ భృతిని అమలు చేయకుండా, మోసం చేసిన ప్రభుత్వ విధానాలపై, డిఎస్సీ ని అవకతవకలతో నిర్వహించి యువతను మోసంచేసినదానిని, ఆడబిడ్డలకు 1500 నెలనెలా ఇస్తానని అబద్ధాలు చెప్పిన విధానాన్ని ఎండగట్టనున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, వైయస్సార్సీపి ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరు పాల్గొనవలసిందిగా కోరారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, జూన్ 6:**

కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ లో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన భారీసభలో రాష్ట్ర హోంశాఖమంత్రి వంగలపూడి అనిత, సాంఘికసంక్షేమ శాఖమంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి , స్థానిక ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఇంకా పలువురు ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. కందుకూరు నియోజకవర్గ టీడీపీ టిడిపి నేతలు రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, బద్దిపూడి శిఖామణి, సుదర్శి శ్యామ్, పులి నాగరాజు, చనుమాల శ్రీధర్, మెండా లెనిన్, ఈదర నరసయ్య తదితరులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెమ్మసాని ఔట్...

**గుంటూరు, జూన్ 6,పెన్ పవర్ :**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విషయంలో మంత్రి నారాయణ మాత్రమే అంతా చూసుకుంటారు. ఆయన పర్యవేక్షణలోనే పనులు జరగాలి. మంత్రి నారాయణ కూడా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అధికారులను ఆదేశిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాత్రం ఇక్కడ కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. పెమ్మసాని తప్పుకున్నారా?. తప్పించారా? అన్న చర్చ టీడీపీ వర్గాల్లోనే జరుగుతుంది. అమరావతి రాజధాని లో రైతుల నుంచి భూమిని సేకరించాలంటే కేంద్ర మంత్రి పెమ్మసాని వచ్చి రైతులకు కొంత నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అయితే నారాయణ మాత్రం పెమ్మసాని జోక్యాన్ని పెద్దగా ఇష్టపడటం లేదని తెలిసింది. ఈ విషయాన్ని గ్రహించిన నాయకత్వం పెమ్మసానికి ఏవైనా పరోక్షంగా ఆదేశాలిచ్చిందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. 2014లోనూ మంత్రి నారాయణ అంతా తానే అయి అమరావతి పనులను చూశారు. నాడు రాష్ట్రమంత్రి పత్తిపాటి పుల్లారావు కూడా తోడుగా ఉన్నారు. మరొక విషయం ఏంటంటే...మంత్రి నారాయణపై చంద్రబాబు, లోకేశ్ పై అపార నమ్మకం ఉంది. ఆయన తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా పూర్తి చేస్తారన్న విశ్వాసం ఉంది. మంత్రి నారాయణకు, చంద్రబాబు కుటుంబానికి సంబంధం ఈనాటిది కాదు. కొన్ని దశాబ్దాలుగా వారి మధ్య నమ్మకమైన మైత్రి నడుస్తుంది. అయితే అమరావతి రాజధాని నిర్మాణంలో మరొకరు క్రెడిట్ కొట్టేయడానికి మంత్రి నారాయణ ఇష్టపడటం లేదని తెలిసింది. మంచైనా, చెడైనా తానే చూసుకుంటానన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేసినట్లు తెలిసింది.
చంద్రబాబు, లోకేశ్ లు కూడా రాజధాని అమరావతి పనుల విషయంలో మంత్రి నారాయణకే పూర్తి బాధ్యతలను అప్పగించారు. అలాగే ఏ విషయం ఉన్నా నారాయణతోనే చర్చిస్తున్నారు. అందుకే అమరావతి రాజధాని పనుల పర్యవేక్షణ, భాధ్యతలనుండి నుంచి, కేందమంత్రి పెమ్మసాని తెలివిగా తప్పుకున్నారా? అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. అధికారులు కూడా మంత్రి నారాయణ మాటకు మాత్రమే విలువ ఇస్తుండటంతో ఇక తన అవసరం ఇక్కడ లేదని పెమ్మసాని చంద్రశేఖర్ తనంతట తానుగానే అమరావతి పర్యవేక్షణ బాధ్యతల నుంచి తప్పుకున్నారన్న చర్చ టీడీపీ వర్గాల్లోనూ నడుస్తుంది. అందుకే అమరావతి రాజధాని ప్రాంతాలలో కేంద్ర మంత్రి పెమ్మసాని హడావుడి పూర్తిగా కన్పించడం మాయమైందంటున్నారు. మరి ఇందులో నిజానిజాలు మాత్రం తెలియదు. ప్రచారం మాత్రం ఇలాగే జరుగుతుంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## 30 కిలోల బరువు తగ్గిన లోకేశ్

**గుంటూరు జూన్ 6, పెన్ పవర్ :** తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ ఐటీ, హెచ్ఆర్డీ మంత్రి నారా లోకేశ్ లుక్‌లో ఊహించని మార్పు కనిపిస్తోంది. ప్రతిపక్షంలో ఉండగా చేపట్టిన 'యువగళం' పాదయాత్రకు ముందు నుంచే బాడీ ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టిన లోకేశ్, ఈ మధ్య మరీ స్లిమ్‌గా మారిపోయారని అంటున్నారు. అంతేకాదు మునుపటి కంటే చాలా యాక్టివ్‌గా కనిపిస్తున్నారని ప్రశంసలు అందుకుంటున్నారు. ఒకప్పుడు చాలా బొద్దుగా ఉండే లోకేశ్ ఏకంగా 30 కిలోల బరువు తగ్గారు. దీనికోసం ఆయన సెపరేట్ డైట్ ప్లాన్ చేసుకున్నారు. తన వెయిట్ లాస్ సీక్రెట్ ను యువనేత తాజాగా బయటపెట్టారు. దీంతో జంక్ ఫుడ్, ఊబకాయం సమస్యలతో సతమతమవుతున్న యువతీయువకులు లోకేశ్ డైట్ సీక్రెట్ గురించి విస్తృతంగా చర్చించుకుంటున్నారు. లోకేశ్ కామెంట్స్ వైరల్ సాధారణంగా బరువు తగ్గాలనుకునే వారు అన్నం పరిమాణాన్ని తగ్గిస్తారు. కానీ లోకేశ్ ఏకంగా రైస్‌కు పూర్తిగా దూరమయ్యారు. తాజాగా తన డైట్ ప్లాన్‌పై స్పందించిన లోకేశ్.. "నేనసలు రైస్ తినను, జీరో రైస్" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే అన్నం తన ఆహార జాబితా నుంచి పూర్తిగా తొలగించడమే తన తాజా వెయిట్ లాస్ వెనుక ఉన్న ముఖ్య కారణమని ఆయన స్పష్టం చేశారు. అధిక బరువు సమస్యను ఎప్పుడో అధిగమించినప్పటికీ, ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలనే ఆలోచనతోనే ఆయన ఈ సరికొత్త 'జీరో రైస్' డైట్‌ను ఫాలో అవుతున్నట్లు చెబుతున్నారు. లోకేశ్ తన బరువును, ఫిట్‌నెస్‌ను అదుపులో ఉంచుకోవడానికి కొన్నాళ్లుగా 'ఇంటర్మీటెంట్ ఫాస్టింగ్' అనే ప్రసిద్ధ పద్ధతిని అనుసరిస్తున్నారు. తన బిజీ షెడ్యూల్‌ను బట్టి ఆయన రోజులో 16:8 లేదా 18:6 ఫాస్టింగ్ పద్ధతులను పాటిస్తున్నారని చెబుతున్నారు. అంటే రోజులో 16 నుంచి 18 గంటల పాటు ఏమీ తినకుండా కఠినమైన ఉపవాసం ఉంటూ, మిగిలిన 6 నుంచి 8 గంటల వ్యవధిలో మాత్రమే ఆహారం తీసుకుంటారు. ఇందులో భాగంగానే ఆయన 'వన్ మీల్ ఏ డే' విధానాన్ని ఎంచుకున్నట్లు చెబుతున్నారు. రోజుకు కేవలం ఒక్క పూట మాత్రమే ఆహారం తీసుకుంటూ తన బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ)ను సమతుల్యంగా ఉంచుకుంటున్నారు. అయితే, ఆ ఒక్క పూట తినే భోజనంలో రైస్ లేకుండా చూసుకుంటూ.. శరీరానికి కావలసిన ప్రోటీన్లు, విటమిన్లు, ఫైబర్ సమృద్ధిగా ఉండేలా పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారని చెబుతున్నారు. ఇక లోకేశ్ డైట్ ప్లాన్ పై నిపుణులు కూడా పాజిటివ్ గానే స్పందిస్తున్నారు. ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్, జీరో రైస్ డైట్ వల్ల శరీరంలో మెటబాలిజం అద్భుతంగా మెరుగుపడుతుందని, బరువు తగ్గడానికి ఇది అత్యంత వేగవంతమైన, సురక్షితమైన మార్గమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, రోజుకు ఒక్క పూటే భోజనం చేసేటప్పుడు ఆ ఆహారంలో శరీరానికి కావలసిన అన్ని రకాల పోషకాలు, ఖనిజాలు ఉండేలా చూసుకోవాలని, లేదంటే నీరసం లేదా పోషకాహార లోపం వచ్చే ప్రమాదం ఉంటుందని సూచిస్తున్నారు.లోకేశ్ 'జీరో రైస్' ఫిట్‌నెస్.. ఎన్ని కిలోలు తగ్గారంటే..? తన వెయిట్ లాస్ సీక్రెట్ ను యువనేత తాజాగా బయటపెట్టారు. దీంతో జంక్ ఫుడ్, ఊబకాయం సమస్యలతో సతమతమవుతున్న యువతీయువకులు లోకేశ్ డైట్ సీక్రెట్ గురించి విస్తృతంగా చర్చించుకుంటున్నారు.

## లైన్ లో పెద్దిరెడ్డి ఉన్నారా...


**తిరుపతి, జూన్ 6, పెన్ పవర్ :** వైసీపీ నాయకులు.. చాలా మందిపై కూటమి ప్రభుత్వం వచ్చాక కేసులు నమోదైన విషయం తెలిసిందే. మద్యం కుంభకోణంలో 3500 కోట్ల రూపాయల మేరకు బొక్కేశారన్న కేసు ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. జగన్ అప్పటి పీఎ.. కె, నాగేశ్వరరావుపై ప్రస్తుతం దృష్టిపెట్టారు. ఇక, అప్పట్లోనే జరిగిన మరిన్ని వివాదాలు.. హత్యలు.. శవం డోర్ డెలివరీ కేసులు.. నాయకులను వెంటాడుతున్నాయి. ఈ పరంపరలో ఇప్పుడు.. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంతు వచ్చింది వైసీపీ హయాంలో పంచాయతీ, అటవీశాఖ మంత్రిగా పెద్దిరెడ్డి వ్యవహరించారు. ఆ సమయంలో కేంద్ర నిధులతో పంచాయతీల్లో రహదారులువేసే పనులు చేపట్టారు. ఇవి రాష్ట్ర వ్యాప్తంగాసాగాయి. ఆయా జిల్లాలో వైసీపీకి చెందిన వారు కాంట్రాక్టులు దక్కించుకున్నారన్నది తెలిసిందే. అయితే.. ఇప్పుడు కేంద్రం నుంచి పనుల నాణ్యతపై సందేహాలు వచ్చాయి. ముఖ్యంగా కొన్ని జిల్లాల్లో రహదారులు పాడయ్యాయని.. ప్రస్తుతం పంచాయతీ రాజ్ అధికారులు కేంద్రానికి లేఖలుపంపారు.అయితే... తాము నిధులు ఇచ్చి, ఆయా పనులు చేపట్టి .. కేవలం నాలు గేళ్లు కూడా కాకుండానే ఎందుకు పాడయ్యాయని.. వీటిపై విచారణ చేయాలని కేంద్రం నుంచి రాష్ట్రానికి తాఖీదు అందింది. దీంతో పెద్దిరెడ్డి జమానాలో చేపట్టిన రహదారుల నిర్మాణం. ముఖ్యంగా ఆయన సొంత నిర్మాణ సంస్థ పీఎల్ఆర్ దక్కించుకున్న కాంట్రాక్టులు.. చేపట్టిన పనులు వంటివాటిపై విజిలెన్స్ అధికారులు దృష్టి పెట్టారు. ఈ మొత్తం వ్యవహారంలో 500 కోట్లరూపాయల మేరకు.. నిధులు సొంతం చేసుకున్నారన్న ఆరోపణలు వున్నాయి అప్పట్లో వీరిద్దరూ విడిపోవడానికి గల కారణాలపై ఎన్నో ఊహాగానాలు చెలరేగగా, దాదాపు నాలుగేళ్ల తర్వాత లలిత్ మోదీ తమ బ్రేకప్ వెనుక ఉన్న అసలు నిజాన్ని బహిరంగంగా వెల్లడించారు. తన సొంత జిల్లా చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి సంస్థ చేపట్టిన పనులు నాసిరకంగా ఉండడం.. ఇక్కడి రహదారులు రెండేళ్లకే ధ్వంసం కావడంతో ఆయా పనులపై విచారణ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. దీనిలో అవకతవకలు భారీగానే జరిగాయని విజిలెన్స్ అదికారులు భావిస్తున్నారు. దీనికితోడు కాంట్రాక్టర్ల ను కూడా బెదిరించి.. పీఎల్ ఆర్ సంస్థకే అన్ని పనులు కట్టబెట్టారన్న ఫిర్యాదులు కూడా ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో పెద్దిరెడ్డిపై చర్యలు ఖాయమని.. నిజాలు నిగ్గుతేలుతాయని చిత్తూరు రాజకీయ వర్గాలు అంటున్నాయి. కాగా.. గత ఏడాది అటవీ భూములు ఆక్రమించుకున్నారని.. పవన్ కల్యాణ్ విమర్శలు చేసినప్పటికీ.. వాటిపైచర్యలు ఏమయ్యాయో.. ఇప్పటికీ అంతుచిక్కడం లేదు.

## మద్యం కేసులో జగన్ కు నోటీసులు

**చిత్తూరు, జూన్ 6,పెన్ పవర్ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలోనే సంచలనం చోటు చేసుకోనంది. మద్య కుంభకోణం దర్యాప్తు చేస్తున్న ఈడీ అధికారులు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు నోటీసులు ఇవ్వబోతున్నారని ప్రచారం జరుగుతోంది. ఇన్నాళ్లు గత ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించిన వారి చుట్టూ తిరిగిన దర్యాప్తు ఇప్పుడు అంతి లబ్ధిదారులను గుర్తించే దిశగా సాగుతోందని టాక్ నడుస్తోంది. ఇప్పటికే కీలక ఆధారాలు సేకరించిన అధికారులు ఇప్పుడు జగన్ పాత్రపై విచారించేందుకు రెడీ అయ్యారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అభియోగాలు ఆధారంగా ఈడీ అధికారులు కూడా వందల మందిని విచారించారు. బండిళ్ల కొద్ది సమాచారాన్ని సేకరించారు. వాటి ఆధారంగా కేసు దర్యాప్తును ముగించాలనే ఆలోచనలో ఉన్నారు. అందుకే ఇప్పటి వరకు లభించిన సాక్ష్యాలు, ఆధారాలను బట్టి కీలక వ్యక్తులను విచారిస్తారని తెలుస్తోంది. అందులో భాగంగానే త్వరలోనే జగన్‌కు నోటీసులు ఇచ్చి విచారణకు పిలుస్తారని అధికార వర్గాల్లో చర్చ నడుస్తోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చింది. రేట్లు పెంచి మద్యం వినియోగం తగ్గిస్తామని చెప్పిన వైఎస్ జగన్ కొత్త పాలసీతో ఆ పని చేస్తామన్నారు. అయితే ఇష్టం వచ్చినట్టు రేట్లు పెంచారు. ఇలా పెంచడం వెనుక వ్యక్తిగత లబ్ధి ఉందని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తూ వచ్చింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దర్యాప్తునకు ఆదేశించింది. ప్రత్యేకంగా సిట్ ఏర్పాటు చేసింది.అధికారంలోకి వచ్చిన మొదట్లో వైసీపీ ప్రభుత్వ పెద్దలు ఇష్టం వచ్చినట్టు రేట్లు పెంచారు. దీని వల్ల మద్యం విక్రయాలు భారీగా పడిపోయాయి. ప్రభుత్వ ఆదాయం కూడా తగ్గిపోయింది. అయితే మళ్లీ మద్యంపై ధరలు తగ్గించారు. దీంతో ఒక్కసారిగా విక్రయాలు పెరిగాయి. ఇలా చేయడంలో ఆర్థిక లావాదేవీలు ఉన్నాయనే ఆరోపణలు మొదటి నుంచి ఉన్నాయి. ఇలా భారీగా విక్రయాలు పెంచుకునే క్రమంలో లంచాలు ఇచ్చిన బ్రాండ్స్‌ను మాత్రమే ప్రమోట్ చేశారని, మిగతా బ్రాండ్స్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచలేదని ప్రధాన ఆరోపణ. ఇలా చేయడం వల్ల బ్రాండ్ల బేస్ ప్రైస్‌ను బట్టి ఒక్కో బాటిల్‌పై 150 నుంచి 600 రూపాయలు వసూలు చేసినట్టు వచ్చిన ఆరోపణలపై ఇప్పుడు దర్యాప్తు సాగుతోంది. దీనికి తోడు మద్యం దుకాణాల్లో కేవలం డిజిటల్ పేమెంట్స్‌ను అనుమతి ఇవ్వకపోవడంపై కూడా అనుమానాలు ఉన్నాయి. అందుకే కూటమి వచ్చిన వెంటనే ఈ వ్యవహారంపై సమగ్రమైన దర్యాప్తుకు ఆదేశించింది. ఈ దర్యాప్తులో రాజ్‌కసిరెడ్డి కీలకంగా వ్యవహరించినట్టు తేలింది. అతన్ని అరెస్టు చేసి విచారిస్తున్న అధికారులు, సప్లై చెయిన్‌ను పట్టుకున్నట్టు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంపై సిట్ ఇప్పటికే అభియోగపత్రం దాఖలు చేసింది. అందులో సంచలన విషయాలు వెల్లడించింది.
ఇప్పటి వరకు విచారణ ఎదుర్కొన్న వ్యక్తులు

# రెండు ప్రభుత్వాల్లో తేడా లేదు...



**నెల్లూరు, జూన్ 6, పెన్ పవర్ :**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అంటే ఒకప్పుడు ఎమ్మెల్యేలు భయపడే వారు. ఆయన నిత్యం డేగకళ్లతో వారి పనితీరును గమనించే వారని ఒకింత కంట్రోల్ లో ఉండేవారు. కానీ 2024 ఎన్నికల్లో కొత్తవారు ఎన్నికయిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. చంద్రబాబు ఎదుట ఒకింత భయం నటిస్తున్నా నియోజకవర్గాల్లో వారు చేయాల్సింది చేస్తున్నారు. చంద్రబాబు ఇచ్చిన వార్నింగ్ లను అసలు లెక్క చేయడం లేదు. తమ పని తాము చేసుకుబోతున్నారు. గెలిచింది ఒకేసారి అయినప్పటికీ గత ఎన్నికల్లో ఖర్చు చేసిన డబ్బును సంపాదించుకోవడం కోసమే ఎక్కువ దృష్టి పెట్టారు. ఇది పార్టీని నియోజకవర్గాల్లో డ్యామేజీ చేస్తుంది.జనంలోనూ గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి పెద్దగా తేడా ఏం లేదన్న భావన ప్రజల్లో కలుగుతుంది. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులనే ఇప్పటి కూటమి ప్రభుత్వం కూడా చేస్తుంది. అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు ఇవేమీ ఓట్లు సంపాదించి పెట్టే అవకాశాలు లేవని గుర్తించకపోవడమే అధికార పార్టీ చేస్తున్న తప్పిదం. గత ఎన్నికల్లో 164 స్థానాలు రావడంతో ఇక తమకు తిరుగులేదన్న ధీమాలో ఉన్నారు. కానీ పెరుగుతున్న ధరలు, లంచాలు, అవినీతి, అరాచకాలు ఈ ప్రభుత్వంలో కూడా ప్రజలకు స్పష్టంగా కనపడుతున్నాయి. దీంతో దెందూ దొందే అని ప్రజలు డిసైడ్ అయినట్లు కనిపిస్తుంది. రానున్న కాలంలో ఇది కూటమి ప్రభుత్వానికి రాజకీయంగా ఇబ్బందులుగా మారే అవకాశముందన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి.వీళ్లకీ వాళ్లకీ పెద్దగా తేడా లేనప్పుడు ఎవరు వస్తే ఏం అన్న భావనలో ప్రజలు ఉన్నట్లు కనపడుతుంది. అమరావతినే తీసుకుంటే ఎన్నికలకు ముందు చెప్పింది వేరు. ఇప్పుడు జరుగుతుంది వేరు. గతంలో ఒకసారి ల్యాండ్ పూలింగ్ కు స్వచ్ఛందంగా రైతులు అమరావతికి భూములు ఇచ్చారు. కానీ ఇక ప్రతి పనికీ వరసగా భూ సేకరణ చేయాలని నిర్ణయించడం నియంతృత్వంగా ఆ ప్రాంత రైతులు కూడా భావిస్తున్నారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ అందడం లేదు. ఆరోగ్య శ్రీసేవలు సక్రమంగా చేరడం లేదు. ప్రభుత్వ సేవల విషయంలోనూ పెద్దగా మార్పులేదు. దీంతో కూటమి ప్రభుత్వంపై ప్రజలకు రెండేళ్లలోనే భ్రమలు తొలిగిపోయాయని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణల్లో కొంత వాస్తవముంది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల లో కూడా అలజడి, వ్యతిరేకత మొదలైంది. చాపకింద నీరులా వ్యతిరేకత మొదలయిందన్న విశ్లేషణలు మాత్రం వెలువడుతున్నాయి. సో... కూటమి సర్కార్ పారాహుషార్.

# జగన్ కోసం షర్మిళ కు హ్యాండ్...



**విజయవాడ, జూన్ 6, (పెన్ పవర్ :**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ షర్మిల చుట్టూ తిరుగుతున్న రాజ్యసభ సీటు వ్యవహారం ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తాజా రాజ్యసభ అభ్యర్థుల అధికారిక జాబితాలో ఆమె పేరు లేకపోవడం రాజకీయ వర్గాలను విస్మయానికి గురిచేసింది. ఏపీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన సమయం నుండి, ఆమెను కర్ణాటక లేదా ఇతర రాష్ట్రాల నుండి పెద్దల సభకు పంపుతారనే బలమైన ప్రచారం సాగింది. సాక్షాత్తూ రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ప్రచారం నడిచినప్పటికీ, చివరి నిమిషంలో ఆమెకు మొండిచేయి ఎదురుకావడం వెనుక ఢిల్లీ వేదికగా భారీ హైడ్రామా నడిచినట్లు రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యూహం వల్లనే షర్మిలకు రాజ్యసభ దక్కలేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. షర్మిలకు రాజ్యసభ సీటు దక్కితే పార్లమెంట్ వేదికగా ఆమె వాయిస్ మరింత బలంగా వినబడుతుంది. అదే సమయంలో రాష్ట్రంలో మరింత దూకుడుగా ఆమె పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు హోదా లభిస్తుంది. అది ఏపీలో కాంగ్రెస్ పునరుజ్జీవనానికి దారితీస్తుంది.ఇది అంతిమంగా జగన్ కు నష్టం జరుగుతుంది. ఎందుంటే వైసీపీ ఓటు బ్యాంక్ అంతా.. కాంగ్రెస్ ఓటు బ్యాంకే. దళితులు, క్రిస్టియన్లు, ముస్లింలు మొదటి నుంచి కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా ఉండేవారు. జగన్ పార్టీ పెట్టుకున్నాక ఆయన వెంట వెళ్లారు. గత ఎన్నికల్లో పలు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల వల్లే వైసీపీ అభ్యర్థులు ఓడిపోయారు. ఈ ప్రమాదం గమనించిన జగన్ .. కాంగ్రెస్ బలోపేతం దిశగా అడుగులు వేయకుండా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. మొదట్లో ఇండీ కూటమి సపోర్టులో ఢిల్లీలో ధర్నా నిర్వహించారు. ఇటీవల ూ×= సహా ఇతర అంశాల్లో కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ హైకమాండ్‌కు ఇస్తున్న సిగ్నల్స్ కారణంగానే షర్మిలకు రాజ్యసభ సీటు చివరి క్షణంలో మిస్ అయినట్లుగా రాజకీయవర్గాలుచెబుతున్నాయి. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో ఎన్డీయే కూటమిని గద్దె దించేందుకు లేదా బిల్లుల విషయంలో అవసరమైనప్పుడు తాము ఇండియా కూటమికి మద్దతు ఇస్తామనే బలమైన సంకేతాలు పంపినట్లు ఢిల్లీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇటీవలి కాలంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలపై జగన్ చేసిన కొన్ని పరోక్ష వ్యాఖ్యలు, పార్లమెంట్‌లో గతంలో లాగా కాకుండా కొన్ని బిల్లుల విషయంలో తీసుకున్న తటస్థ వైఖరి.. కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి ఆయన ఇచ్చిన శాంపిల్స్ అనే చర్చ నడుస్తోంది.
షర్మిల వల్ల ఏపీలో కాంగ్రెస్‌కు వచ్చే తాత్కాలిక మైలేజ్ కంటే, జగన్ మోహన్ రెడ్డి ద్వారా జాతీయ స్థాయిలో లభించే రాజకీయ ప్రయోజనాలే ఎక్కువని కాంగ్రెస్ అధిష్టానం లెక్కలు వేసుకున్నట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ కేంద్రంలో అధికారం సాధించాలంటే దక్షిణాది సీట్లే కీలకం. ఉత్తరాదిలో ఆ పార్టీ తేలిపోతోంది. దక్షిణాదిలో ఇప్పటికి ఏపీ మినహా అన్నింటిలోనూ కాంగ్రెస్ లేదా మిత్రపక్షాల ప్రభుత్వాలు ఉన్నాయి. ఈ పొలిటికల్ ఈక్వేషన్స్ వల్లే కాంగ్రెస్ హైకమాండ్ షర్మిల సీటు విషయంలో వెనక్కి తగ్గిందని, ఫలితంగా ఆమెకు దక్కాల్సిన పదవి చివరి నిమిషంలో చేజారిందని భావిస్తున్నారు. వైఎస్ కుటుంబంలో మొదలైన ఆస్తి వివాదాలు, ఆరోపణలు ఇప్పుడు ఢిల్లీ పీఠాన్ని కూడా కదిలిస్తున్నాయి. తల్లి విజయమ్మతో ఆస్తి వివాదాలు, కోర్టు కేసులతో ఇబ్బందులు పడ్డ జగన్, ఈ రాజ్యసభ సీటును అడ్డుకోవడం ద్వారా చెల్లి షర్మిలకు గట్టి షాక్ ఇచ్చారని అనుకోవచ్చు. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో ఏపీ కాంగ్రెస్‌లో ఎలాంటి అంతర్గత కలహాలకు దారితీస్తాయో, షర్మిల తన తదుపరి వ్యూహాన్ని ఎలా అమలు చేస్తారో వేచి చూడాలి.

## కేఎల్ రాహుల్ ఆస్కార్ లెవల్ యాక్టింగ్.. DRS తీసుకోకుండా మోసపోయిన ఆఫ్ఘన్ టీమ్



**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ పీసీఏ స్టేడియంలో ఇండియా వర్సెస్ ఆఫ్ఘనిస్తాన్ మధ్య జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో ఒక ఇంట్రెస్టింగ్ ఘటన చోటు చేసుకుంది. టీమిండియా స్టార్ ప్లేయర్ కేఎల్ రాహుల్ గ్రౌండ్‌లో చూపించిన ఆస్కార్ లెవల్ యాక్టింగ్ ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆయన చేసిన చిన్న ట్రిక్‌కు ఆఫ్ఘనిస్తాన్ జట్టు సీదా బురిడీ కొట్టి పెద్ద దెబ్బ తిన్నది.

భారత్ ఫస్ట్ ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేస్తున్న టైమ్‌లో.. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్ వేసిన ఒక బాల్ కేఎల్ రాహుల్ బ్యాట్‌కు తగులుకుంటూ వికెట్ కీపర్ చేతుల్లోకి వెళ్ళింది. బాల్ బ్యాట్‌కు తాకిన (జుఙస్త్రవ) శబ్దం రావడంతో ఆఫ్ఘన్ ఫీల్డర్లంతా అవుట్ అంటూ గట్టిగనే అరిచారు. రివ్యూ (DRS) తీసుకుందామా వద్దా అని ఆఫ్ఘన్ కెప్టెన్, వికెట్ కీపర్ ఆలోచిస్తున్న టైమ్‌లో.. కేఎల్ రాహుల్ ఏమాత్రం టెన్షన్ పడకుండా, మస్తు కూల్‌గా నా బ్యాట్‌కు అస్సలు తాకలేదు అన్నట్టు తల అడ్డంగా ఊపాడు. కేఎల్ రాహుల్ ఇచ్చిన ఆ కాన్ఫిడెంట్ ఎక్స్‌ప్రెషన్ చూసి.. ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్ నిజంగానే బ్యాట్‌కు తగల్లేదు కావొచ్చు అని నమ్మి రివ్యూ తీసుకోకుండా డ్రాప్ అయ్యాడు.

**రీప్లే చూస్తే మైండ్ బ్లాక్:**

కట్ చేస్తే.. ఆ తర్వాత టీవీ స్క్రీన్ పైన రీప్లే వేసి చూపిస్తే ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్ల మైండ్ బ్లాక్ అయిపోయింది. ఎందుకంటే బాల్ పక్కాగా కేఎల్ రాహుల్ బ్యాట్ ఎడ్జ్‌ను తాకుతూనే వెళ్ళింది. ఒకవేళ ఆఫ్ఘన్ గనుక రివ్యూ తీసుకుంటే రాహుల్ అవుట్ అయ్యి పెవిలియన్‌కు చేరేవాడు. కానీ మనోడి ఆస్కార్ లెవెల్ యాక్టింగ్‌ను నమ్మి ఆఫ్ఘన్ టీమ్ ఒక గోల్డెన్ ఛాన్స్‌ను మిస్ చేసుకుంది.

**రాహుల్‌కు ఆస్కార్ ఇవ్వొచ్చన్న మాజీ క్రికెటర్:**

ఈ సీన్ చూసి కామెంట్రీ బాక్స్‌లో ఉన్న మాజీ ఇంగ్లాండ్ స్పిన్నర్ గ్రేమ్ స్వాన్ ఫుల్ ఫిదా అయ్యాడు. ప్రెజర్ టైమ్‌లో కేఎల్ రాహుల్ మెయింటైన్ చేసిన కూల్‌నెస్‌ను మెచ్చుకుంటూ.. రాహుల్ చేసిన యాక్టింగ్‌కు ఆయనకు ఖచ్చితంగా ఒక ఆస్కార్ అవార్డ్ ఇవ్వచ్చు.. పాపం ఆఫ్ఘన్ ప్లేయర్లు ఆయన్ను గుడ్డిగా నమ్మి మోసపోయారు అంటూ నవ్వుకున్నాడు. ఆధునిక క్రికెట్‌లో డీఆర్ఎస్ (DRS) ఎంత ఇంపార్టెంటో.. ప్లేయర్ల బాడీ లాంగ్వేజ్, స్ప్లిట్ సెకండ్ డెసిషన్స్ మ్యాచ్‌ను ఎలా మారుస్తాయో చెప్పడానికి ఈ ఇన్సిడెంట్ ఒక పక్కా ఎగ్జాంపుల్ అని క్రికెట్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పేర్కొంటున్నారు.

## ఆఫ్ఘన్‌తో టెస్ట్: సెంచరీలతో కదం తొక్కిన గిల్, రాహుల్.. తొలి రోజు భారత్ ఆధిపత్యం

- భారత్-ఆఫ్ఘనిస్థాన్ ఏకైక టెస్టు
- టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా
- మొదటి రోజు ఆట చివరికి టీమిండియా తొలి ఇన్నింగ్స్ స్కోరు 368/3
- కేఎల్ రాహుల్ 100 అవుట్... సెంచరీ చేసి క్రీజులో ఉన్న గిల్
- అర్ధసెంచరీతో ఆకట్టుకున్న పంత్
- వికెట్ల కోసం చెమటోడ్చిన ఆఫ్ఘన్ బౌలర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా తొలి రోజు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (103 నాటౌట్), సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (100) అద్భుతమైన సెంచరీలతో కదం తొక్కగా, యువ ఆటగాడు సాయి సుదర్శన్ (81), రిషభ్ పంత్ (50 నాటౌట్) అర్ధశతకాలతో రాణించారు. దీంతో, శనివారం తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్ లో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 368 పరుగుల భారీ స్కోరుతో పటిష్ఠ స్థితిలో నిలిచింది. మొహాలీలోని మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మరో ఆలోచన లేకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. సుదీర్ఘమైన టీ20 సీజన్ తర్వాత టెస్ట్ క్రికెట్‌కు భారత బ్యాటర్లు ఎలా అలవాటు పడతారన్న ప్రశ్నకు వారు తమ బ్యాట్లతోనే సమాధానమిచ్చారు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (24) తక్కువ స్కోరుకే వెనుదిరిగినా, తర్వాత వచ్చిన బ్యాటర్లు ఆఫ్ఘన్ బౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు.

రెండో వికెట్‌కు క్రీజులో నిలిచిన కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరూ ఆఫ్ఘన్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. ఈ క్రమంలో సుదర్శన్ 81 పరుగుల వద్ద ఔటవగా, వీరిద్దరి మధ్య రెండో వికెట్‌కు 139 పరుగుల కీలక భాగస్వామ్యం నమోదైంది. ఆ తర్వాత కెప్టెన్ గిల్‌తో జతకట్టిన రాహుల్, తన క్లాస్ ఆటతీరుతో ఆకట్టుకుంటూ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే, శతకం సాధించిన మరుసటి బంతికే 100 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రాహుల్ పెవిలియన్ చేరాడు.

అనంతరం క్రీజులోకి వచ్చిన వికెట్ కీపర్ రిషభ్ పంత్‌తో కలిసి కెప్టెన్ గిల్ ఇన్నింగ్స్ కొనసాగించాడు. పంత్ తనదైన శైలిలో దూకుడుగా ఆడగా, గిల్ ఎంతో బాధ్యతాయుతమైన కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంటూ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. వీరిద్దరూ అజేయంగా నాలుగో వికెట్‌కు 121 పరుగులు జోడించి

తొలి రోజు ఆటను ముగించారు. గిల్ (103 బ్యాటింగ్), పంత్ (50 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. మరోవైపు, ఆఫ్ఘనిస్థాన్ బౌలర్లు రోజంతా తీవ్రంగా శ్రమించారు. ముఖ్యంగా పేసర్లు తొలి రెండు సెషన్లలో భారత బ్యాటర్లను కొంతవరకు కట్టడి చేసే ప్రయత్నం చేసినా, చివరి సెషన్‌లో పూర్తిగా తేలిపోయారు. సలీం సఫీ రెండు వికెట్లు తీయగా, జియావుర్ రహ్మాన్ షరీఫీకి ఒక వికెట్ దక్కింది. రెండో రోజు ఉదయం బౌలర్లు తాజాగా ఉన్నప్పుడు పరిస్థితులు అనుకూలించవచ్చనే ఆశతో వారు రెండో కొత్త బంతిని కూడా తీసుకోలేదు. మొత్తంగా తొలి రోజు ఆట పూర్తిగా టీమిండియాకే సొంతమైంది.

## కెప్టెన్‌గా తొలగింపు.. సూర్యకుమార్ ఫస్ట్ రియాక్షన్ ఇదే..!

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత టీ20 జట్టు కెప్టెన్సీ బాధ్యతల నుంచి తొలగించిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ తొలిసారి సోషల్ మీడియాలో స్పందించాడు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో భారత క్రికెట్ జట్టు ఫొటోను షేర్ చేశారు. “ఎంతో ప్రతిభావంతులైన ఈ ఆటగాళ్ల బృందానికి నా శుభాకాంక్షలు. రాబోయే సవాళ్లలో ఈ జట్టు విజయం సాధించాలని కోరుకుంటున్నాను” అని సూర్యకుమార్ రాసుకొచ్చాడు. కెప్టెన్సీ పోయినప్పటికీ జట్టుకు మద్దతుగా నిలిచిన అతడి క్రీడాస్ఫూర్తిని అభిమానులు మెచ్చుకుంటున్నారు.మరో పోస్ట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని సూర్యకుమార్ అభినందించాడు. టీమ్‌ఇండియాకు వైభవ్ ఎంపికవ్వడంపై హర్షం వ్యక్తం చేశాడు. “నువ్వు ఈ అవకాశాన్ని కష్టపడి సంపాదించుకున్నావు. నీ క్రికెట్ ప్రయాణాన్ని చూడటానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను” అని పేర్కొన్నాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 776 పరుగులు చేసిన 15 ఏళ్ల వైభవ్‌ను సూర్య మనస్ఫూర్తిగా అభినందించడం విశేషం.మార్చిలోనే సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత్ టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను గెలుచుకుంది. అయితే ఆ తర్వాత జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లలో అతడు ఫామ్ కోల్పోయాడు. ప్రపంచకప్‌లో కూడా కేవలం 242 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ నేపథ్యంలో సెలెక్టర్లు భవిష్యత్తు ప్రణాళికల్లో భాగంగా సూర్యకుమార్‌ను పక్కనబెట్టి శ్రేయస్ అయ్యర్‌కు టీ20 కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించారు.



## రగులుతున్న కసిలో లెనిన్ లవ్.. దీంతో జోరు పెరిగేనా?






అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘లెనిన్’ నుంచి ‘సోల్ ఆఫ్ లెనిన్’ అనే కొత్త సాంగ్ విడుదలైంది. జూన్ 26న సినిమా రిలీజ్ కాబోతున్నా ఇప్పటివరకు పెద్దగా ప్రమోషన్ల హడావుడి లేకపోవడంతో ఈ పాటతోనైనా బజ్ క్రియేట్ అవుతుందా అని అక్కినేని ఫ్యాన్స్ చూస్తున్నారు. నార్మల్ గా సినిమా విడుదలకు నెల రోజుల ముందే ప్రమోషన్ల వేగం పెంచుతారు. కానీ ఈ మూవీ టీమ్ మాత్రం చాలా లేట్ గా తమ పబ్లిసిటీని ఈ పాటతో మొదలుపెట్టింది.

లేటెస్ట్ గా వచ్చిన ఈ సాంగ్ ఒక రొటీన్ లవ్ సాంగ్ లా కాకుండా, కథలోని ఇంటెన్సిటీని హైలెట్ చేస్తోంది. నిజమైన ప్రేమలో ఉండే పెయిన్, స్ట్రగుల్స్ ను విజువల్ గా బాగానే ప్రెజెంట్ చేశారు. అఖిల్ తో పాటు హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే స్క్రీన్ ప్రెజెన్స్ ఆకట్టుకునేలా ఉంది. రగులుతున్న కసిలో ఇద్దరి ప్రేమ ఏదో ఛాలెంజ్ ను ఫేస్ చేయనున్నట్లు తెలుస్తోంది. తమన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్, వాగ్దేవి వాయిస్ ఈ ఎమోషనల్ మెలోడీకి బాగా సెట్ అయ్యాయి. కళ్యాణ్ చక్రవర్తి రాసిన లిరిక్స్ కూడా డెప్త్ తో ఉన్నాయి.కెరీర్ స్టార్ట్ చేసి పదేళ్లు కావస్తున్నా అఖిల్ కు ఇప్పటివరకు సరైన కమర్షియల్ బ్రేక్ రాలేదు. ఏజెంట్ డిజాస్టర్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని చేస్తున్న సినిమా కావడంతో లెనిన్ పై అతని కెరీర్ డిపెండ్ అయి ఉంది. మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్టైనర్ ను అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్టైన్మెంట్స్ కలిసి నిర్మిస్తున్నాయి. నాగార్జున, నాగవంశీ లాంటి పెద్ద నిర్మాతలు వెనకుండటం ఈ ప్రాజెక్ట్ కు ఉన్న మెయిన్ అడ్వాంటేజ్.మొదట్లో ఈ సినిమాను మే 1న రిలీజ్ చేయాలనుకున్నా, రామ్ చరణ్ పెద్ది సినిమాతో పోటీ వద్దని జూన్ 26కు మార్చారు. అయితే షూటింగ్ ఇంకా కొద్దిగా పెండింగ్ లో ఉండటం వల్లే ప్రమోషన్స్ ఆలస్యమయ్యాయనే ఒక టాక్ కూడా ఉంది. ప్రమోషన్ల పరంగా ఇప్పటివరకు సైలెంట్ గా ఉన్న మేకర్స్, ఇకపై నాన్ స్టాప్ గా

కంటెంట్ ను వదిలితేనే బాక్సాఫీస్ దగ్గర ఆశించిన ఓపెనింగ్స్ రాబట్టడం సాధ్యమవుతుంది.ఎందుకంటే మరికొన్ని పెద్ద సినిమాలు కూడా లైన్ లో ఉన్నాయి. ఈ కాంపిటీషన్ ను తట్టుకోవాలంటే కేవలం ఒక సాంగ్ తో సరిపెట్టకుండా టీజర్లు, ట్రైలర్లు, ప్రెస్ మీట్స్ తో జనాల్లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేయాలి. అఖిల్ మాస్ లుక్ తో పాటు ఈ ఎమోషనల్ కంటెంట్ ఆడియన్స్ కు ఎంతవరకు రీచ్ అవుతుందో చూడాలి. మరి ఈ కొత్త సాంగ్ ఇచ్చిన బూస్ట్ తో లెనిన్ టీమ్ ప్రమోషన్ల సౌండ్ ఎంతవరకు పెంచుతుందో తెలియాలంటే కొద్ది రోజులు ఆగాల్సిందే.



**రష్మిక మందన్న అద్భుతమైన బ్లేజర్ మరియు బాడీసూట్ లుక్‌లో గ్లామ్ కోటియన్‌గా మారింది**

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com